ప్రజాశక్తి
గురువారం 24 ఏప్రిల్ 2025



డిఐఇఒగా తవిటినాయుడు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్



జిల్లా ఇంటర్ విద్యా శాఖాదికారిగా శివ్వాల తవిటినాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన శ్రీకాకుళంలో ఆర్ఐఒగా, డివిఇఒగా, మన్యం జిల్లా ప్రత్యేక అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడ నియమితులయ్యారు. ఇంటర్ విద్యలో ఆర్ఐఒ, డివిఇఒ పోస్టులను కలిపి జిల్లా ఇంటర్ విద్యా శాఖాధికారి పోస్టును ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వుల జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇంటర్ విద్యా శాఖ అధికారిగా తవిటి నాయుడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు విద్యాశాఖా అధికారులు ప్రిన్సిపల్స్ ,అధ్యాపకులు , సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పదో తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయి

- 87.04 శాతం ఫలితాలతో రాష్ట్రంలో 7వ స్థానం
- 79 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత
- 9 మంది విద్యార్థులకు 590పైగా మార్కులు
- 60 పాఠశాలల్లో గత ఏడాది కంటే తగ్గిన ఫలితాలు





డొంక హర్షిణి (595), కేదారి లోకేష్ (595), కె.సాశీల్య (595)




పి.సాయివిజయ్ (596), ఎం. నిహాల్ (595)

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాలో బాలికలే పైచేయి సాధించారు. ఈ ఏడాది 87.04 శాతం ఫలితాలతో మన జిల్లా రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 91 శాతం ఫలితాలతో రాష్ట్రంలో 7 వ స్థానంలో నిలవగా, ఈ ఏడాది 87.04శాతం సాధించింది. జిల్లాలోని 79 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించగా, గత ఏడాది కంటే 60 పాఠశాలల్లో ఫలితాలు తగ్గాయి. మరోవైపు పక్కనే గల పార్వతీపురం మన్యం జిల్లా ....శాతం ఉత్తీర్ణతతో వరుసగా మూడోసారి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.

ఈఏడాది జిల్లా వ్యాప్తంగా మొత్తం 22,777 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 19,824 మంది ఉత్తీర్ణులై 87.04 శాతం ఫలితాలు సాధించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది సరాసరి 2శాతం ఫలితాలు తగ్గాయి. జిల్లా వ్యాప్తంగా బాలురు 11,413 మంది హాజరు కాగా వారిలో 9748 మంది ఉత్తీర్ణులై 85.41 శాతం ఫలితాలు సాధించారు. బాలికలు 11,364 మంది హాజరు కాగా వారిలో 10,076 మంది ఉత్తీర్ణులై 88.67 శాతం ఫలితాలు సాధించారు. జిల్లాలో ప్రైవేటు స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు.

102 మంది విద్యార్థులకు 590కు పైగా మార్కులు

జిల్లా వ్యాప్తంగా 102 మంది విద్యార్థులు 590 మార్కులు దాటి సాధించారు. అత్యధికంగా బొబ్బిలిలోని అభ్యుదయ స్కూలు విద్యార్థి పక్కి సాయి విజయ్ 596 మార్కులు సాధించాడు. విజయనగరానికి చెందిన డొంక హర్షిణి, మల్లారెడ్డి నిహాల్, సింగంపల్లి శ్రీ వెంకట ఆనంద్ లాస్య ప్రియ, కేదారి లోకేష్, కొల్లి సౌశీల్య 595 మార్కులు చొప్పున సాధించారు. 9మంది విద్యార్థులు 594 చొప్పున సాధించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సత్తా చాటిన విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో సత్తా చాటారు. 590 మార్కులు దాటి 9 మంది విద్యార్థులు సాధించారు. కొయ్య హరీష్ (భోగాపురం మోడల్‌స్కూలు) 593, సంగరెడ్డి వివేక్ (జెడ్‌పి హైస్కూలు, గర్భాం) 593, లావేటి మెహర్ రేష్మ (నెల్లిమర్ల గురుకుల పాఠశాల) 592, చోడవరపు శివ (కారాడ గురుకుల పాఠశాల) 592, పెదిరెడ్ల భాగ్యశ్రీ (కొట్యాడ జెడ్‌పి హైస్కూలు) 592, శంబంగి లావణ్య (పక్కి జెడ్‌పి హైస్కూలు) 592, తాడేల రేవంత్ (భైరిపురం జెడ్‌పి హైస్కూలు) 591, సెనేటి మోహన్ (కారాడ బిసి గురుకుల పాఠశాల) 591, పైల యశోధ (జిన్నాం జెడ్‌పి హైస్కూలు (581)




సంగిరెడ్డి వివేక్, (593) కె.హరీష్ (593)

మార్కులు సాధించారు.

వివిధ యాజమాన్య పాఠశాలల ఫలితాలు

జిల్లాలో వివిధ యాజమాన్యాల కింద నడుస్తున్న పాఠశాలల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 9మంది విద్యార్థులు 590 మార్కులు దాటి సాధించారు. 13 ఎపి మోడల్ స్కూల్స్ నుంచి 1158మంది పరీక్షకు హాజరు కాగా 1075 మంది ఉత్తీర్ణులై 92.83 శాతం ఫలితాలు సాధించారు. 3 ఎపి రెసిడెన్షియల్ స్కూల్స్ నుంచి 161 మంది హాజరు కాగా 169మంది ఉత్తీర్ణులై 99.38 శాతం నమోదు చేశారు. 8సాంఘిక సంక్షేమశాఖ గురుకులాల నుంచి 559 మంది హాజరు కాగా 485 మంది ఉత్తీర్ణులై 86.76 శాతం, 6 బిసి గురుకులాలు నుంచి 410 మంది హాజరు కాగా 396 మంది ఉత్తీర్ణులై 96.59 శాతం, 26 కెజిబివి పాఠశాలల నుంచి 971 మంది పరీక్షకు హాజరు కాగా 890 మంది ఉత్తీర్ణులై 91.66 శాతం, 214 జెడ్పీ హైస్కూల్స్ నుంచి 11488 మంది పరీక్షకు హాజరు కాగా 9526 మంది ఉత్తీర్ణులై 82.92 శాతం ఫలితాలు సాధించారు.

5 మున్సిపల్ హైస్కూల్స్ నుంచి 682 మంది హాజరు కాగా 439 మంది ఉత్తీర్ణులై 64.37శాతం, 132 ప్రైవేటు పాఠశాలలు నుంచి 6314 మంది హాజరు కాగా 6088 మంది ఉత్తీర్ణులై 96.42 శాతం ఫలితాలు సాధించారు. ఒక ఎయిడెడ్ పాఠశాల నుంచి 147మంది హాజరు కాగా వారిలో 128 మంది ఉత్తీర్ణులై 87.08 శాతం ఫలితాలు సాధించారు.

గత పదేళ్లలో జిల్లాలో వచ్చిన ఫలితాలు

సంవత్సరం	శాతం
2015-16	92.47
2016-17	93.36
2017-18	96.01
2018-19	97.28
కరోనా సంవత్సరం..	
2019-20	100
2020-21	100
కరోనా తరువాత	
2021-22	77.50
జిల్లా విభజన అనంతరం	
2012-23	76.60
2023-24	91.82
2024-25	87.04




సిహెచ్ శివ (592) , శంబంగి లావణ్య (592)



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

సకాలంలో విత్తనాలు అందించాలి

స్థాయీ సంఘ సమావేశాల్లో జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయగనరంటౌన్

ఈ ఏడాది జిల్లాలో వర్షపాతం ఆశాజనకంగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై జిల్లాలో ప్రజా ప్రతినిధులందరికీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయాధికారికి సూచించారు. జెడ్‌పి ఛైర్మన్ అధ్యక్షతన బుధవారం స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. వివిధ అంశాలపై చర్చించారు. మామిడి పంట వల్ల రైతులకు అధిక లాభాలు వచ్చే పరిస్థితులు కల్పించాలని ఉద్యాన శాఖాధికారులను ఛైర్మన్ ఆదేశించారు. జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖలో ఖాళీ గా ఉన్న అంగన్వాడీ సిబ్బందిని త్వరితగతిన భర్తీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రానున్న వేసవి సెలవుల్లో కస్తూరిభా పాఠశాలల్లో అవసరమైన మౌలికసదుపాయాలు ముందస్తుగా సిద్ధం చేయాలని, సర్వశిక్ష అభియాన్ కోర్డినేటర్ ను ఆదేశించారు. కెజిబివిల్లో ఉత్తీర్ణత శాతం తగ్గడంపై ఆయన మాట్లాడుతూ లోట్లుపాట్లు ఉంటే తన దృష్టి తేవాలన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మంగళవారం జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకుల పై జరిగిన దాడిని ఈ సందర్భంగా ఖండించారు. చనిపోయినవారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 3వస్థాయీ సంఘ సమావేశానికి బాబూజీనాయుడు, 5వ స్థాయీ సంఘ సమావేశానికి సంకిలి శాంతకుమారి అధ్యక్షత వహించారు. జెడ్‌పి సిఇఒ బివి సత్యనారాయణ, స్థాయీ సంఘాల సభ్యులు, జెడ్‌పిటిసిలు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం

లక్కవరపుకోట : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దామని జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. కొట్యాడ గ్రామంలో మండల పరిషత్తు నిధులు రూ.10లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే మన దేశానికి దిక్సూచి అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎంపిపి గేదెల శ్రీనివాసరావు, సర్పంచ్ కె.దేవి, మహేష్, మండల వైసిపి కన్వీనర్ గుమ్మడి సత్యనారాయణ, బోని కృష్ణ, సూరిదేముడు, కే అప్పారావు, నాగరాజు, దేవుడుబాబు తదితరులు పాల్గొన్నారు.

సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దండి

ఎక్సైజ్ శాఖ కమిషనర్ రామచంద్రరావు

ప్రజాశక్తి-కొత్తవలస



సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ రామచంద్రరావు

నాటు సారా లేని గ్రామాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ పైడి. రామచంద్రరావు ఎక్సైజ్ అధికారులకు సూచించారు. కొత్తవలస ఎక్సైజ్ స్టేషన్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నవోదయం 2.0 కార్యక్రమాన్ని మే 3వ తేదీ నాటికి పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. కొత్తవలస స్టేషన్ పరిధిలో గల వేపాడ, ఎల్. కోట, కొత్తవలస మండలంలో క్షుణ్ణంగా పరిశీలించి నాడు సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఎవరైనా నాటుసారా తయారీ, అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తవలస ఎక్సైజ్ సిఐ జిఎస్ రాజశేఖర్ నాయుడు, ఎస్సైలు విఎన్‌రాజు, ఎన్. రమ్యశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో డిఎస్‌పి విచారణ

ప్రజాశక్తి - వేపాడ

ఎస్ఐ బి.దేవిపై నమోదైన ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదుపై జగ్గయ్యపేట, గుడివాడలో డిఎస్‌పి ఎం. వీరకుమార్ బుధవారం విచారణ చేపట్టారు.నాలుగోసారి గ్రామంలో విచారణ చేపట్టారు. అనంతరం వల్లంపూడి పోలీస్ స్టేషన్ రికార్డులు పరిశీలించారు. ఈ విచారణలో డిఎస్‌పితో పాటు రూరల్ సిఐ అప్పలనాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐ బి.దేవికి బదిలీ

వల్లంపూడి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ బి. దేవిని విజయనగరం విఆర్‌కు బదిలీ చేశారు. ఆమె స్థానంలో కొత్తవలస ఎస్ఐ ఎస్ సుదర్శన్‌రావుని ఇక్కడకు నియమించినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

అప్రోచ్ రోడ్డు రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజాశక్తి-భోగాపురం

విమానాశ్రయానికి వెళ్లే రహదారిలోని రైతుల అప్రోచ్‌రోడ్డు సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హామీ ఇచ్చారు. విమానాశ్రయానికి సంబంధించిన గుడెపువలస, రావివలస అమటాం, సవరవిల్లి, దల్లిపేట,బైరెడ్డి పాలెం గ్రామాలకు చెందిన రహదారిలో బుధవారం ఆయన పర్యటించారు. ప్రధాన సమస్య అయిన విమానాశ్రయానికి వెళ్లే అప్రోచ్ రోడ్డులో తమ పొలాల్లోకి రహదారి సౌకర్యం కల్పించాలని రైతులు, నాయకులు కోరారు. అప్రోచ్ రోడ్డుకు ఇరువైపులా భూమి ఎంత ఉందో కొలతలు వేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అప్రోచ్ రోడ్డు రహదారికి భూములు ఇచ్చినప్పటికీ కోర్టు వివాదంలో పరిహారం అందలేదని నాయకులు మట్ట అయ్యప్ప రెడ్డి, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, యర్రప్పల నారాయణ తదితరులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కూడా అధికారులతో మాట్లాడి పరిహారం వచ్చేలా చూస్తానని అన్నారు. గతంలో విమానాశ్రయ ఆర్ అండ్ ఆర్ కాలనీలకు ఇచ్చిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తయినప్పటికీ 22ఎ లో ఉండడంతో బ్యాంకులకు వెళ్లి రుణాలు తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారని మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్‌డిఒకు ఆదేశించారు. అప్రోచ్ రోడ్డు నుంచి అమకాం గ్రామానికి వెళ్లే రహదారి కావాలని ఆ గ్రామ నాయకులు కోరడంతో సమస్యను సరిచేస్తానని కలెక్టర్ తెలిపారు. అమటాం రావివలస వద్ద అండర్ పాత్ కావాలని గ్రామస్థులు కోరగా అందుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు. విమానాశ్రయ నిర్మాణానికి భూములు ఇచ్చిన ప్రతి రైతుకు న్యాయం చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు తెలిపారు. తహశీల్దార్ సురేష్, ఎయిర్‌పోర్ట్ ప్రతినిధులు రామరాజు, సర్పంచ్ ఉప్పాడ విజయభాస్కర్ రెడ్డి, నాయకులు సూర్యనారాయణ మూర్తి రాజు, కోరాడ తాతారావు, కొత్తయ్య రెడ్డి, కొల్లి రామ్మూర్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు, రైతులు

అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం

పూసపాటిరేగ : ప్రజల నుండి వచ్చే వినతులకు అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. పూసపాటి రేగ తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన వినతులు, ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన వినతులు, రీ ఓపెన్ అయిన వినతులపై కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన వినతులకు క్షేత్ర స్థాయితో పరిశీలించి సరైన సమాధానం ఇవ్వాలన్నారు. విఆర్‌ఒలతో మాట్లాడుతూ ఐవిఆర్ఎస్ కాల్స్‌లో పాస్ బుక్ జారీ చేసేటప్పుడు నిర్దేశిత రుసుము కన్నా అదనంగా వసూలు చేస్తున్నారని కొంతమంది విఆర్‌ఒలపై ప్రజలు ఫిర్యాదు చేసారని, క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ చేయడం లేదని, వెరిఫికేషన్‌కు వస్తున్నట్లు నోటీస్‌లు జారీ చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, ఇక పై అటువంటి ఫిర్యాదులకు తావు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ఆర్‌డిఒ కీర్తి, తహసీల్దార్ తాడ్డి గోవింద్, డిటి, ఆర్ఐలు, విఆర్‌ఒలు పాల్గొన్నారు



మాట్లాడుతున్న కమిషనర్ నల్లనయ్య, వయోజన విద్య ఉప సంచాలకులు సోమేశ్వరరావు

అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ఉద్దేశం

వయోజన విద్య డిడి అల్లు సోమేశ్వరరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నిరక్షరాసులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస పథకం ముఖ్య ఉద్దేశమని నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య, వయోజన విద్య ఉపసంచాలకులు అల్లు సోమేశ్వరరావు అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు, వెల్ఫేర్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఉల్లాస్ పథకం అమలులో భాగంగా వయోజన నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు 100 రోజుల కార్యాచరణను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. నగర పరిధిలో 10,200 మంది వయోజన నిరక్షరాసులు ఉన్నట్లు అంచనా మేరకు అందరినీ సమాయత్తం చేయాలన్నారు. వయోజన విద్య ఉపసంచాలకులు అల్లు సోమేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా వయోజన నిరక్షరాస్యులను గుర్తించి నివేదిక అందించాలని అన్నారు. అనంతరం జరిగిన మరో సమావేశంలో కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ టిట్కో గృహ లబ్ధిదారులలో గుర్తించిన అనర్హులకు నోటీసులు జారీ చేయాలన్నారు. ఇల్లు పొందేందుకు అయిష్టత కనబరిచిన వారిని 15 రోజుల్లోగా జాబితా నుండి పేర్లను తొలిగించాలని చెప్పారు . అలాగే కొత్త లబ్ధిదారుల వివరాలను సేకరించాలన్నారు. సమావేశంలో టిపిఆర్ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

గుండె పోటుతో మానాపురం సర్పంచ్ మృతి

ప్రజాశక్తి-దత్తిరాజేరు



సర్పంచ్ గొటివాడ దాసు (ఫైల్)

మండలంలోని పెదమానాపురం గ్రామ సర్పంచ్ గొటివాడ దాసు బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. గ్రామ అభివృద్ధి పనుల్లో భాగంగా ఎస్‌సి కాలనీ వద్ద డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు చేపడుతూ మధ్యాహ్నం భోజన సమయానికి ఇంటికి వచ్చారు. ఒక శుభకార్యానికి వెళ్లి భోజనం చేసిన అనంతరం కుర్చీలో కూర్చుని అక్కడకక్కడే కుప్ప కూలిపోయారు. వెంటనే వైద్యం అందించేందుకు గజపతినగరం ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సర్పంచ్ మృతితో గ్రామంలో విషాదం అలముకుంది. అకాల మరణంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. దాసుకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పలువురు టిడిపి, వైసిపి నాయకులు, గ్రామస్తులు సందర్శించి నివాళులర్పించారు.

తాగునీటి సమస్యలుంటే తెలపండి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగర ప్రజలకు తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, గుంతల పూడ్చివేత, పైప్లైన్ లీకేజీ, కాలువల మరమ్మతు పనులు వంటి సమస్యలు ఎదురైనట్లయితే ప్రజలు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు నేరుగా ఫోన్లో తమ సమస్యలను వివరించవచ్చునని కమిషనర్ పల్లినల్లనయ్య తెలిపారు. ఈ కింద సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల నెంబర్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ఆయా నెంబర్లకు ఫోన్ చేసి సమస్యలను వివరించవచ్చని చెప్పారు. కార్యాలయపు కాల్ సెంటర్ నెంబర్ 98499 06486కు ఫోన్ చేసి సమస్యలను తెలుపవచ్చునని చెప్పారు. డిఇ శ్రీనివాసరావు 9849907025, డిఇ ప్రసాద్ 9849908295. డిఇ మణికుమార్ 98499 07027, ఎఇ రవికుమార్ 95502 99664కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

శుభ్రమైన ఆహారాన్ని అందించాలి

శుచి, శుభ్రతమైన ఆహారాన్ని అందించడమే అన్నా క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశమ నినగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఉన్న అన్నాక్యాంటీన్ వద్దకు వెళ్లి అక్కడ ప్రజలకు అందిస్తున్న అల్పాహారాన్ని స్వయంగా స్వీకరించారు. అక్కడికి వచ్చిన ప్రజలను కూడా ఆహారం పట్ల వారి అభిప్రాయాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆకలిని తీర్చేందుకు అన్నాక్యాంటీన్లను ఏర్పాటు చేసిందన్నారు. ఆహారంతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచడం, వేడివేడి ఆహార పదార్థాలను అందివ్వడం అన్నాక్యాంటీన్ల గొప్పతనం అని అన్నారు.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

జెవివి ఆధ్వర్యాన పుస్తక దినోత్సవం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వ్యాప్తంగా పుస్తక వారోత్సవాలను నిర్వహిస్తోంది. బుధవారం అంతర్జాతీయ పుస్తక దినోత్సవం మొదలుకొని ఈనెల 30 శ్రీశ్రీ జయంతి వరకు ఈవారోత్సవాలు కొనసాగుతాయి. స్థానిక గురజాడ గ్రంథాలయంలో ఈ కార్యక్రమాన్ని పూర్వ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రొంగలి పోతన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుస్తకాలు తిరిగి చదివే అలవాటును ప్రజల్లోకి తీసుకెళ్లడం, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ప్రజలకు ఉపయోగపడే అనేక పుస్తకాల పఠనంపై ఆసక్తిని కలిగించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెవివి నాయకులు తెలిపారు. విజ్ఞాన వేదిక చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలందరినీ కోరారు. సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ చీకటి దివాకర్ పుస్తక పఠనం ఏ విధంగా మహామహులను తీర్చిదిద్దిందో వివరిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు. జెవివి జిల్లా కార్యదర్శి రమణ్ ప్రభాత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు వి. రాజగోపాల్, రమణ్ ప్రభాత్, శశిధర్, జి.నిర్మల, సింహాచలం పాల్గొన్నారు.

బొబ్బిలి: ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని స్థానిక గ్రంథాలయంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లైబ్రేరియన్ స్వర్ణలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి పుస్తకం ఆవిర్భావ చారిత్రక పరిణామాన్ని వివరించారు. మానవ మనుగడ, చరిత్ర, శాస్త్రంనకు ఆధారాలు పుస్తకాలే అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా బుక్ మాత్రమే కీలకమైందని అన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ టీచర్ శ్రీరామమూర్తి, శ్రీనివాస్, చిట్టిబాబు పాల్గొని ప్రస్తుత సమాజంలో పుస్తకాల ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులకు, పాఠకులకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయానికి విజయ గౌరి అందజేశారు.

ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

తెర్లాం: స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పుస్తక దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఇఒ జాన త్రినాథరావు విద్యార్థులు పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు శ్రీదేవి, సిఆర్‌పి సర్వేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల కాల్పులు హేయమైన చర్య : మంత్రి

ప్రజాశక్తి-విజయనగరం

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో విహరిస్తున్న పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని రాష్ట్ర సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ చర్యను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని కోరారు. ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు విదేశీయులతో పాటు, 28 మంది అమాయకుల ప్రాణాలను బలిగొని, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్యగా పేర్కొన్నారు. ఈ ఘటనలో విశాఖపట్నం వాసి చంద్రమౌళి మృతి చెందడం బాధాకరమైన విషయమని అన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పోగొట్టుకున్న 264 మొబైల్స్ బాధితులకు అందజేత

ప్రజాశక్తి-విజయనగరంకోట

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న రూ. 42.85 లక్షల విలువ చేసే 264 మొబైళ్లను ట్రేస్ చేసి బాధితులకు బుధవారం ఎస్‌పి వకుల్‌జిందాల్‌జిల్లాపోలీసుకార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూప వివిధ ప్రాంతాల్లో మొబైల్స్ ను పోగొట్టుకున్నబాధితులు ఇకపై విజయనగరంలోని సైబరు సెల్ కార్యాలయంకు రావాల్సిన అవసరం లేదని, తమకు దగ్గరలోని పోలీసు స్టేషన్‌ను సంప్రదించి, మొబైల్ పోయినట్లు లేదా మిస్ అయినట్లుగా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న మొబైల్ ఫోనులను ట్రాక్ చేసేందుకు ప్రత్యేకంగా 'మిస్సింగు మొబైల్ ట్రాకింగ్ సిస్టం' నుఏర్పాటు చేసామన్నారు. జిల్లా ప్రజలకు పోలీసు సేవలను మరింత సులభతరం చేసేందుకు 8977945606 మొబైల్ నంబరునుకూడా ఏర్పాటు చేసామని తెలిపారు.

రేవళ్లపాలేన్ని సందర్శించిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- శృంగవరపుకోట

మండలంలోని రేవళ్ళపాలెం గ్రామాన్ని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు బుధవారం సందర్శించారు. గ్రామంలో గల పలు సమస్యలపై గ్రామ సచివాలయంలో చర్చించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులతో మధాహ్న భోజనం మెనూ గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంచినీటి హెడ్ ట్యాంక్‌ను సందర్శించారు. ట్యాంక్ రిపేర్స్ కోసం వెంటనే ఎస్టిమేట్ వేసి ఇస్తే ఎదో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కొంతమంది మహిళలు తమకి తాగు నీరు ఇబ్బందిగా ఉంది అని చెప్పగా వెంటనే వారికి తన సొంతంగా ఖర్చులతోబోరు వేయిస్తానని సెక్రటరీకి తెలిపారు. ఆయన వెంట ఎంపిపి సండి సోమేశ్వరరావు, ఎంపిడిఒ సతీష్, సర్పంచ్ రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి, ఎపిఒ రమ్య, హౌసింగ్ ఎఇ శ్రీను, ఆర్ఐ మనోజ్, పిఆర్ సాయిశ్రీను, మండల కో ఆప్షన్ సభ్యులు బషీర్, పెదకండేపల్లి సర్పంచ్ యాళ్ల రమణ, ఎంపిటిసి దేముడు, తదితరులు పాల్గొన్నారు.



బొబ్బిలి : సాయి విజయ్‌కు స్వీటు తినిపిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపాల్

పదింతల ఆనందం

- పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు
- ప్రయివేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత



విద్యార్థులను అభినందిస్తున్న న్యూసెంట్రల్‌స్కూలు కరస్పాండెంట్ రవితేజ

జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు అధిక మార్కులు సాధించారు. కొన్ని పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ మార్కులు సాధించారు. ఈ ఏడాది 87.04 శాతం ఫలితాలతో జిల్లా రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 91 శాతం ఫలితాలతో రాష్ట్రంలో 7 వ స్థానంలో నిలవగా, ఈ ఏడాది 87.04శాతం సాధించింది. జిల్లాలోని 79 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించగా, గత ఏడాది కంటే 60 పాఠశాలల్లో ఫలితాలు తగ్గాయి.

అభ్యుదయ విద్యార్థులు విజయఢంకా

ప్రజాశక్తి-బొబ్బిలి

పదో తరగతి ఫలితాలలో అభ్యుదయ పాఠశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. ఈ పాఠశాలకు చెందిన పక్కి సాయి విజయ్ 596మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచాడు. వెన్నెల ప్రసన్న 591, జి.యశ్వంత్ కుమార్ 589, ఎం.యశస్వి 589, బి.కీర్తన 589, ఎన్.సాయి ప్రణయ 589, జి.జాహ్నవి 589 మార్కులు సాధించి సత్తా చాటారు. 590కి పైగా ఇద్దరు, 585కి పైగా 12మంది, 580కి పైగా 32మంది, 570కి పైగా 70మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ మద్రాపు కూర్మినాయుడు, ప్రిన్సిపాల్ చింతా శారద చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

సంతకవిటి: మండలంలోని శేషాద్రిపురం శ్రీ సంతోషి స్కూల్లో 22 మంది విద్యార్థులు పది పరీక్షలు రాస్తే అందరూ పాసై శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాలకు చెందిన లండా శిరీషా 585, సిరిపురపు దిలీప్ 583, పున్నాన మౌనిక 578మార్కులు సాధించి మండలంలో టాపర్లగా నిలిచారు. నలుగురుకు 570కు పైగా వచ్చాయని ప్రిన్సిపాల్ తమ్మినేని సింహాచలం తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల హవా



మెహెర్ రేష్మ (592)

నెల్లిమర్ల : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు సత్తా చాటాయి. సతివాడ మోడల్ స్కూల్, జరజాపుపేట, మొయిద, కొండవెలగాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, ఎంజెపి బిసి గురుకుల పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించాయి. సతివాడ మోడల్ స్కూల్ 97శాతం, కొండ వెలగాడలో 97శాతం, జరజాపుపేటలో 94శాతం, ఎంజెపి బిసి గురుకుల పాఠశాలలో 89 శాతం, తంగుడుబిల్లి ఉన్నత పాఠశాల 94శాతం, సారిపల్లి 94, రామతీర్థం 92, కొండగుంపాం 92, బొప్పడాం 90 శాతం కలిపి మొత్తం ప్రభుత్వ పాఠశాలలు 85శాతం ఉత్తీర్ణత సాధించాయి. వీరిలో ఎంజెపి బిసి గురుకుల పాఠశాలకు చెందిన ఎల్. మెహెర్ రేష్మ 592 మార్కులు, వై. యశశ్రీ 587 మార్కులు, రామతీర్థం ఉన్నత పాఠశాలకు చెందిన పి.మహేష్ బాబు 586, ఆర్. జ్ఞానేశ్వరరావు 585 మార్కులు సాధించారు. సతివాడ మోడల్ పాఠశాలకు చెందిన కె.వెన్నెల 580 మార్కులు సాధించారు.

చైతన్య విద్యా నికేతన్ విద్యార్థులు ప్రతిభ

బొబ్బిలి: టెన్త్ ఫలితాలలో శ్రీచైతన్య విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో చదువుతున్న బి.రోహిత్ 543, కె.రాందీప్ 530 మార్కులు సాదించి ప్రతిభ కనబరిచారు. 12మంది విద్యార్థులు 400మార్కులకు పైగా సాదించినట్లు పాఠశాల సెక్రటరీ డి.పద్మ, కరస్పాండెంట్ గౌరీశంకర్ చెప్పారు. ప్రతిభ కబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

బాడంగి: స్థానిక పిఎంశ్రీ జెడ్పి పఠశాలలో 104 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగ 86 మంది పాసై 83 శాతం ఫలితాలు వచ్చాయి. పిన్నవలస గ్రామానికి చెందిన ఎస్‌విఆర్ పాఠశాల విద్యార్థి కొల్లి సౌశీల్య 595 మార్కులు సాధించింది. మండలంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానం ఇదే పాఠశాలకు చెందిన గొట్టాపు మణికంఠ, రౌతు కిరణ్ 581 మార్కులు వచ్చాయి. కానూరు తులసి 578, తెంటు హరిప్రియ 572 మార్కులు సాధించారు. 500 మార్కులకు పైగా 13 మంది విద్యార్థులు సాధించారు. వీరిని స్థానిక సర్పంచ్ రమేష్, ఎంపిటిసి శ్రీను, పిఎంసి చైర్మన్, హెచ్‌ఎం సత్యన్నారాయణ, ఉపాధ్యాయ, నాన్ టీచింగ్ సిబ్బంది అభినందించారు.

గంట్యాడ: మండలంలోని మదనాపురం మోడల్ పాఠశాలలో 95 మందికి 82 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వారపురెడ్డి సత్య తనుజ 585 మార్కులు సాధించారు. జ్యోతిరావు పూలే పాఠశాలకు చెందిన కొంచాడ ప్రవళిక 586 మార్కులు సాధించారు.

వేపాడ: బక్కునాయుడుపేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు 93 మంది పరీక్షలు రాయగా 86 మంది పాసై 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో పసిగాడ ఎరునమ్మ 579, పెంట దీపిక 577, వానపల్లి జనని 559 మార్కులు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ రావాడు ఈశ్వరరావు అభినందనలు తెలిపారు. కెజిబివి వసతి గృహానికి చెందిన 40 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 36 మంది పాసై 90 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎన్.యామిని 568, సిహెచ్ హాసిని 559, ఎల్. లలిత 549 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపల్ కిరణ్మయి అభినందనలు తెలిపారు. మండలంలో ఈ ఏడాది 360 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 309 మంది ఉత్తీర్ణత సాధించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బొద్దాన యామని 564, సేనాపతి గోపి 554 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ వల్లి తెలిపారు. పాఠశాల ఫలితాల పట్ల ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ చైర్మన్, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

డెంకాడలో 87శాతం ఉత్తీర్ణత

డెంకాడ: మండలంలోని పదవ తరగతి ఫలితాల్లో 87శాతం తీర్ణత సాధించారు. మండలంలోని 9 పాఠశాలల్లో 542 మందికి గాను 469 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 42 మంది బాలురు, 31 మంది బాలికలు ఫెయిల్ అయ్యారు. ఎపి మోడల్ స్కూల్‌కు చెందిన పతివాడ హిమవర్ష 588, డెంకాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మండల వాగ్దేవి 585 మార్కులు, జొన్నాడ పాఠశాలకు చెందిన పి.భాను ప్రకాష్‌కు 582 మార్కులు వచ్చాయి. కెజిబివి విద్యార్థి ఎం.దుర్గామల్లికకు 582 మార్కులు వచ్చాయి. మండలంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచారు.

బొబ్బిలిరూరల్ : పది పరీక్షల్లో లక్షల్లో ఖర్చు పెట్టి కార్పొరేట్ స్కూళ్లలో చదివించినా రాని ఫలితాలను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న పేద విద్యార్థులు సాధించారు. కోమటిపల్లి మహాత్మా జ్యోతిభా బాలుర గురుకుల పాఠశాల, పక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శాతం ఉత్తీర్ణత సాధించారు. గురుకుల పాఠశాలలో 73 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 73 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో 500 పైబడి 57 మంది మార్కులు సాధించారు. 592 మార్కులు సాధించి సిహెచ్.శివకు ప్రిన్సిపాల్ పురుషోత్తమ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. పక్కిలో 36 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే 36 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో ఒక విద్యార్థి 592 మార్కులు సాధించాడు. మొత్తంగా మండలంలో 94 శాతం ఉత్తీర్ణతతో ముందున్నారు.

శ్రీ ఆదిత్య విజయభేరి

శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. 41 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలోఎం.పైడి లక్ష్మీభారతి 586, ఎం.శరణ్య 585, నగర ఆకాంక్ష 583 మార్కులు సాధించారు. 12 మంది విద్యార్థులు 550కుపైగా మార్కులు సాధించారు. విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ ఎ. ఉమా నాయుడు, ప్రిన్సిపాల్ కళ్యాణి,



విద్యార్థినులు అభినందస్తున్న యాజమాన్య ప్రతినిధులు

ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్‌గా వివేక్



రేవంత్(591)

మెరకముడిదాం: పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి జిల్లా టాపర్‌గా గర్భాం జెడ్‌పి హెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన సంగిరెడ్డి వివేక్ 593 మార్కులతో నిలిచాడు. మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో బైరిపురం జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన తాడేల రేవంత్ 591 మార్కులతో అదరగొట్టారు. వీరిని గర్భాం హెచ్‌ఎం ఎస్-ఎస్‌ఆర్ ఆచార్యులు అభినందించారు. వివేక్ తల్లి తండ్రులు ఈశ్వరరావు, సత్యవతి లెంకపేట గ్రామానికి చెందిన సామాన్య దిగువ మధ్య తరగతికి చెందిన వాళ్ళు. పేద కుటుంబానికి చెందిన వివేక్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించినందుకు ఆనందంగా ఉందని వారు తెలిపారు. భవిష్యత్తులో ఇంజనీర్ అవ్వటమే ధ్యేయమని వివేక్ తెలిపాడు.

భోగాపురం: మండలంలో 83శాతం ఉత్తీర్ణత సాధించామని ఎంఇఒ చంద్రమౌళి తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్‌కి చెందిన కొయ్య హరీష్ 593 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. కె.ప్రియదర్శిని 587 మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది. మోడల్ స్కూల్ 99 శాతం ఉత్తీర్ణత వచ్చింది. రావాడికి చెందిన విజ్ఞాన భారతి పబ్లిక్ స్కూల్ శతశాతం ఉత్తీర్ణత సాధించింది.

సిబ్బంది అభినందించారు.

రాజాం: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 207 మంది విద్యార్థులు గాను 147 మంది విద్యార్థులు పాసై 70.06శాతం ఉత్తీర్ణత సాధించారని హెచ్‌ఎం తెలిపారు. మండంగి హవలి 580 మార్కులు సాధించిం దన్నారు. కెజిబివికు చెందిన 36 మంది పరీక్షలు రాయగా 32 మంది విద్యార్థినులు పాసై 88.89 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ సావిత్రి తెలిపారు. జి. జోత్స్న 573, ఎస్ పల్లవి 552, ఎ.జీవిత 550 మార్కులు సాదించా రన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో 62 మంది విద్యార్థినిలకు 48 మంది పాసై 76శాతం ఉత్తీర్ణత సాధించా రని ప్రిన్సిపాల్ మాధురి తెలి పారు. గండవరపు దీపిక 567, బసిన శ్రావణి 566, కొండపల్లి స్వాతి 545 సాధించి నట్లు తెలిపారు.

కొత్తవలస : మండలంలో 10వ తరగతి పరీక్షల్లో కెజిబివి, కంటకాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. కెజిబివిలో 39 మంది పరీక్షలకు హాజరు కాగా 36 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో పి.లికిత 560, యు రామలక్ష్మి 546 మార్కులు సాధించారు. కంటకాపల్లి హైస్కూల్లో 39 మంది పరీక్షకు హాజరు కాగా 34 మంది పాసయ్యారు. వీరిలో సందీప్ 528, బి. కార్తీక్ 501 మార్కు లు సాధించారు.

మండలంలో మంగళపాలెం వద్ద ఉన్న సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు వి.దివ్య 586, డి.మనస్విత 584, పి.హాసిని 583, మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ సుధారాణి, కరస్పాండెంట్ సిస్టర్ కేథరిన్ అభినందించారు.

శ్రీ లక్ష్మి గణపతి స్కూల్ విజయభేరి



వినయశ్రీను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

విజయనగరం టౌన్ : టెన్త్ ఫలితాల్లో నగరంలోని శ్రీ లక్ష్మి గణపతి స్కూల్ విద్యార్థులు వందశాతం ఫలితాలతో విజయభేరి మ్రోగించారు. అర్.వినయశ్రీ 588 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. విద్యార్దులను పాఠశాల ప్రిన్సిపాల్ జి.పద్మరాజు ,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

మండల టాపర్‌గా రైతు బిడ్డ

రామభద్రపురం: కొట్టక్కి గ్రామానికి చెందిన రైతుబిడ్డ సాయిరెడ్డి ధర్మతేజ 582 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. గ్లోబల్ వ్యూ స్కూల్‌లో 42 మందికి 42 మంది పాసై శతశాతం ఫలితాలు సాధించడంతో పాటు జి.సంపత్ 571 మార్కులు సాధించి మండల టాపర్ 2గా నిలిచాడు. మండలంలో 415 మంది పరీక్షలు రాయగా 369 మంది పాసై 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. జెడ్‌పి ఉన్నత పాఠశాలల్లో బాలికలు అత్యధిక మార్కులు సాధించడం గమనార్హం. జిల్లాలోనే అతి పెద్ద పాఠశాలగా పేరొందిన రామభద్రపురం పాఠశాల్లో 196 మందికి గాను 165 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆర్.భవాని 567 మార్కులతో ప్రథమ స్థానం పొందింది. కెజిబివికు చెందిన బి.శ్రావణి 550 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఉత్తీర్ణత శాతం రావడం ఆనందంగా ఉందని ఎంఇఒ తిరుమల ప్రసాద్ అన్నారు.


గుర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంతో పాటు మంచి మార్కులు సాధించినట్లు ఎంఇఒ భాను ప్రకాష్ తెలిపారు. మండలంలోని మొత్తం 13 హైస్కూల్‌లో 76 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 634 మంది పరీక్షలకు హాజరు కాగా 482 మంది పాస్ అయినట్లు తెలిపారు. కెల్ల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి యడ్ల యశ్వంత్ 580 సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. నడుపూరు పాఠశాల విద్యార్థి 567 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచినట్లు చెప్పారు.

తెర్లాం: మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 569 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 520 మంది ఉత్తీర్ణులై 91 శాతం సాధించారు. పెరుమాలి ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన వి.నిహారిక 585, గేదెల హేమంత్‌కుమార్ 578, తెర్లాం ఉన్నత పాఠశాలకు చెందిన ఈదుబిల్లి సాద్విక్ 577 మార్కులు సాధించారు. వీరిని ఎంఇఒ జె త్రినాధరావు అభినందించారు.

బాలికలదే హవా

రేగిడి : మండలంలోని 14 ఉన్నత పాఠశాలలో బాలికలదే హవా కనిపించింది. 627 మంది పరీక్షలకు హాజరు కాగా, 547 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 91శాతం, బాలుర 83శాతం ఉత్తీర్ణత సాధించారు. కందిస జెడ్‌పి హైస్కూలుకు చెందిన వంజరాపు కావ్యశ్రీ 574 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. రేగిడి జెడ్‌పి హైస్కూలుకు చెందిన పాలవలస సాయి శ్రీ మండల స్థాయిలో 573 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, కడగల శ్రీవల్లి 572 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు .విద్యార్థులను ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులు ఎంవి ప్రసాద్ రావు , బి.ఎరకయ్య అభినందించారు.

ఫోర్టుసిటీ విజయకేతనం



వి.మేఘన(593)

విజయనగరంటౌన్ : ఫోర్టుసిటీ పాఠశాల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో విజయ కేతనం ఎగుర వేసారు. పరీక్షకు హాజరైన 137 మంది విద్యార్థులలో వి. మేఘన 593 మార్కులతో పాఠశాల టాపర్ గా నిలిచింది. 591 మార్కులతో యన్. మౌక్తిక వైష్ణవి ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. 21 మంది విద్యార్థులు సైన్స్ సబ్జెక్టులోను, 18 మంది విద్యార్థులు గణితంలోనూ వందకు వంద మార్కులు సాధించారు. విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల చైర్మన్ కె.ఎ.పి. రాజు (శివ), వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టరు కొయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమాగ, ఉపాధ్యాయులు అభినందించారు.

సర్వేపల్లి విద్యానికేతన్ విద్యార్థుల ప్రభంజనం

శృంగవరపుకోట: పట్టణంలోని సర్వేపల్లి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించగా అందులో కేదారి లోకేష్ 595, జి. జయవర్ధన్ 590, పి. గ్రీష్మ 587, పి.సాయి ప్రణవి 579, డి రోహిత్ సాయి 578 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. స్థానిక శ్రీగౌరీ విద్యానికేతన్ విద్యార్థులు ఉమాశ్రీ 571, కె.నిఖిల్ సాయి 565, పి. తేజస్విని 555 మార్కులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ కె సన్యాసినాయుడు, ప్రిన్సిపాల్ కె వెంకటరాము తెలిపారు.

న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థుల హవా

విజయనగరంటౌన్ : న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎం.నిహాల్ 595 మార్కులు సాధించి నగరంలో ప్రథమ స్థానం, జిల్లాలో ద్వితీయ స్థానం పొందారు. 589 ఇద్దరు, 585 నలుగురు, 580 దాటి ఐదుగురు, 570 దాటి ఆరుగురు విద్యార్థులు మార్కులు సాధించారు. చడం జరిగింది. ఈ ఘన విజయం లో సహకరించిన విద్యార్థులు, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులను పాఠశాల కరెస్పాండెన్ సిహెచ్ విఎం రవితేజ అభినందించారు.

ఎయిమ్ స్కూల్ ప్రభంజనం





పి. జోష్నవి (594), కె.జోష్నిక(593)

విజయనగరంటౌన్ : తోటపాలెంలోని ఎయిమ్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పతివాడ జోష్నవి 594, కర్రి జోష్నిక 593 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల సంచాలకులు కె.ఆనంద్ కుమార్, పరిపాలన అధికారులు బాలాజీ, సురేష్ అభినందించారు.

విజయనగరం శ్రీచైతన్య పాఠశాల 1,2 బ్రాంచ్‌ల విద్యార్థులు విజయభేరి మోగించారు. బ్రాంచ్ 1 పాఠశాలకు చెందిన డొంక హర్షిణి 595 మార్కులతో జిల్లాలో రెండో స్థానంలో నిలిచింది. విజయనగరం 1,2 బ్రాంచ్‌ల్లో పది మంది విద్యార్థులు 590కు పైగా, 162 మంది 550కు పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను రీజనల్ ఇంచార్జి వి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ శ్రీధర్‌బాబు అభినందించారు.

గురజాడ పాఠశాలల హవా



విక్టరీ చూపుతున్న విద్యార్థులు

గురజాడ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎస్.హాన్సిక 586 మార్కులు సాధించింది. 500 మార్కులు దాటిన విద్యార్థులు 43 మంది, 540 మార్కులు దాటిన విద్యార్థులు 25 580 మార్కులు దాటిన విద్యార్థులు ఐదుగురు ఉన్నారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజి, కరస్పాండెంట్ స్వరూప, ప్రధానోపాధ్యాయులు పూడి శేఖర్ అభినందించారు.

సత్తా చాటిన శ్వేతా చలపతి



సంజయ్‌ను అభినందస్తున్న ప్రిన్సిపాల్

బొబ్బిలి: పదో తరగతి ఫలితాలలో శ్వేతా చలపతి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాల నుంచి 48మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్ జార్జ్ చెప్పారు. పాటొజు సంజయ్ 587 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. 580 మార్కులకు పైగా ఐదుగురు, 550కు పైగా 19మంది విద్యార్థులు మార్కులు సాధించి సత్తా చాటారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్ జార్జ్, పాఠశాల కరస్పాండెంట్ సుజయ కష్ణ రంగారావు, చైర్మన్ బేబినాయన అభినందించారు.

అభ్యాస్ ప్రభంజనం



నవ్యసాయి(593)

చీపురుపల్లి: గరివిడి పట్టణంలో గల అభ్యాస్ స్కూల్ విద్యార్థులు 590 మార్కులు దాటి 8 మంది విద్యార్థులు, 580 మార్కులు దాటి 28 మంది, 570 మార్కులు పైబడి 47 మంది, 560 మార్కులు దాటి 61 మంది, 550 మార్కులు దాటి 74 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచారు. ఇందులో ప్రధానంగా 593 మార్కులతో అలజంగి నవ్యసాయి ప్రథమ స్థానంలో నిలిచారు. చల్ల లాస్యశ్రీ 592, కొరుపోలు భువన కృతి 592, పోరాన హాసిని 592, కండియాన వైనవి 592 మార్కులతోనూ, చింతపల్లి లక్ష్మీ ప్రసన్న 591, పిల్ల హర్షవర్ధన్ నాయుడు 590, కారి షర్మిలతులసి 590 మార్కులను సాధించారు.




కెబి కృతి(592)



సిహెచ్ లాష్యశ్రీ (592)



హాసిని(592)



వినవి(592)



లక్ష్మీ ప్రసన్న (591)

అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - భోగాపురం

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి సీఎం సహాయ నిధి చెక్కును రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు బుధవారం అందజేశారు. చేపల కంచేరు పంచాయతీ పిన్నింటి పాలెం గ్రామానికి చెందిన కాగితాల మధు గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో ఆయనకు సీఎం సహాయ నిధి నుంచి రూ.70వేలు వచ్చింది. మధు కుటుంబ సభ్యులకు పోలిపల్లిలో ఈ చెక్కును బంగార్రాజు అందజేశారు. టిడిపి నాయకులు నీలాపు అప్పల రామిరెడ్డి, కోరాడ తాతారావు, రీసు రమణ, లోకేష్ పాల్గొన్నారు.

బొబ్బిలి: తమ కుమారుడు హర్షిత, కుమార్తె శాస్త్ర శస్త్ర చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేసి ఎల్ఒసి ఇచ్చినందుకు సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే బేబినాయనకు కునుకు వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు. బొబ్బిలి మండలం సిహెచ్ బొడ్డవలసకు చెందిన కునుకు మన్మధరావుకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరిద్దరు పుట్టుక నుంచి వినికిడి లోపంతో బాధ పడుతున్నారు. గతంలో ఇద్దరికి రూ.17లక్షల వరకు ఖర్చు చేసి శస్త్ర చికిత్స చేశారు. మరో శస్త్ర చికిత్సకు రూ.14లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో వైద్యానికి డబ్బులు లేకపోవడంతో ఎమ్మెల్యే బేబినాయనను కలిసి తమ గోడును వినిపించారు. దీంతో ఎమ్మెల్యే బేబినాయన సీఎం చంద్రబాబుతో మాట్లాడి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఒకొక్కరికి రూ.4,94,900 మంజూరు చేస్తూ ఎల్ఒసి ఇవ్వడంతో బొబ్బిలి కోటలో వాటిని బుధవారం అందించారు. దీంతో వారు ఎమ్మెల్యే బేబినాయన, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

భోగాపురంలో దేవిశ్రీ ప్రసాద్ సందడి

ప్రజాశక్తి - భోగాపురం

ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ మంగళవారం సాయంత్రం భోగాపురంలో ప్రత్యక్షమై సందడి చేశారు. జాతీయ రహదారిపై శ్రీకాకుళం వైపు వెళ్తూ హైవేలో ఉన్న అపర్ణ హోటల్ వద్ద కొంతసేపు ఆగారు. ఇది తెలుసుకున్న కొంతమంది అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగారు. అనంతరం కొంతసేపు సొంత పని చూసుకొని అక్కడి నుంచి విజయనగరం వైపు వెళ్ళిపోయరు.

రైతులను గుర్తించాలి

వంగర: కూరగాయలు పువ్వులు పండించుకోవడానికి, షెడ్ నెట్లు నిర్మించుకోవడానికి ఆసక్తి గల రైతులను గుర్తించాలని ఏరియా కోఆర్డినేటర్ ఎ.చిరంజీవి అన్నారు. ఈ మేరకు స్థానిక వెలుగు కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సభ్యులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్ నెట్లు నిర్మించుకునే రైతులకు, 10 సెంట్లు వ్యవసాయ భూమి కలిగి కరెంటు బోరు నీరు ఉన్న రైతులను గుర్తించి సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం ద్వారా చేపలు పెంపకం చేసే రైతులను గుర్తించి వీరికి సబ్సిడీ రుణాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. పెరటి కోళ్ల పెంపకానికి క్లస్టర్ స్థాయిలో ఆసక్తిగల సభ్యులను గుర్తించి మదర్ పౌల్ట్రీ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఎపిఎం టి.మంగమ్మ, బిఒడి సభ్యులు పాల్గొన్నారు.

నేడు భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - బొబ్బిలి

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు పి.శంకరరావు పిలుపునిచ్చారు. గురువారం చేపట్టనున్న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని బుధవారం పట్టణంలోని కర పత్రాలతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా పట్టించుకోవడం లేదన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. కలెక్టరేట్ వద్ద జరగనున్న ధర్నాకు కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

పోప్ ఫ్రాన్సిస్ మరణం తీరని లోటు

ప్రజాశక్తి- బొబ్బిలి

ప్రపంచ క్రైస్తవుల అత్యున్నత మత ప్రబోధకులు, అధిపతి పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి, ముఖ్యంగా ప్రపంచ క్రైస్తవ సమాజానికి తీరని లోటని ఆంధ్ర ఇవాంజిలికల్ లూదరన్ చర్చ్ డెలిగేట్ జెసి రాజు అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణించి మూడవ రోజు అయిన నేపథ్యంలో జెసి రాజు గృహంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొవ్వొత్తులు వెలిగించి వారి మరణం పట్లతీవ్ర సంతాపాన్ని తెలియ చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. జెసి రాజు మాట్లాడుతూ పోప్ ఫ్రాన్సిస్ ప్రేమ, ఆప్యాయత కలబోసిన వ్యక్తని, వారి సేవలు ఆయనలోని ప్రేమ, కరుణ వినయం ఆత్మాత్మిక ధైర్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. చర్చ్ ప్రతినిధులు పివిఎ మెర్సీ బాయ్, డేవిడ్ జె విక్టర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి- గంట్యాడ

మండలంలోని లక్కిడాంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మాజీ ఎంపిపి, టిడిపి నాయకులు కొండపల్లి కొండలరావు బుధవారం పరిశీలించారు. పనులను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు, ఆ గ్రామ సర్పంచ్ పవన్ కుమార్, సీనియర్ నాయకులు పరదేశినాయుడు, వేసలపు దేవుడు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్నినాయుడు, ఉప సర్పంచ్ నాయుడు తదితరులు ఉన్నారు.

వేతన బకాయిలు చెల్లించండి

ప్రజాశక్తి- శృంగవరపుకోట

ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని తిమిడి గ్రామంలో మట్టి పనులను పరిశీలనకు వచ్చిన ఎపిఒ రమ్యను జనసేన నియోజకవర్గనాయకుడు వబ్బిన సన్యాసినాయుడు బుధవారం కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని తిమిడి గ్రామ ఉపాధిహామీ కూలీలకు 6 వారాల బకాయి వేతనాలు ఇవ్వాలని చెప్పారు. ఎపిఒ మాట్లాడుతూ కొత్త జాబ్ కార్డులు, యాడింగులు, స్ప్లిటింగులు దరఖాస్తు పెట్టిన వెంటనే మంజూరు చేస్తామని, పశువుల షెడ్లకు రోడ్లకు, ఇతర మెటీరియల్ పనులకు త్వరలోనే నిధులు విడుదల అవుతాయని సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ చొక్కాకుల రఘురాం, ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజు, మెట్లు ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

కూటమితోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి- లక్కవరపుకోట

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. బుధవారం కాసాపేట పంచాయతీలోని కూర్మవరం గ్రామం నుంచి నూకాలమ్మ గుడి వరకు రూ.30 లక్షల వ్యయంతో సుమారు 300 మీటర్ల సీసీ రోడ్డుకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కె. రాంప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు నాయుడు, మాజీ జెడ్‌పిటిసి రావు, కొల్లి రమణమూర్తి పాల్గొన్నారు.

వాహనాలు సీజ్

ప్రజాశక్తి - బొబ్బిలిరూరల్

మండలంలోని పారాది వేగావతి నది వద్ద అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు తహశీల్దార్ యం.శ్రీను అదేశాల మేరకు బుధవారం నదివద్ద ఒక జేసీబి, రెండు ట్రాక్టర్లను సీజ్ చేశామని ఆర్ఐ కొల్లి రాంకుమార్ తెలిపారు. అక్రమ ఇసుక తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకొంటామని తహశీల్దార్ హెచ్చరించారు. విఆర్ఒ రవి పాల్గొన్నారు.

చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - భోగాపురం

భోగాపురం నుంచి ముక్కాం వెళ్లే జంక్షన్‌లో గంగరాళ్ల చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయింది. చెరువులో మృతదేహం తేలియాడుతున్నట్లు బుధవారం సాయంత్రం స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని బయటికి తీశారు.

వ్యక్తిగత ఎదుగుదలకు క్రమశిక్షణ అవసరం

ప్రజాశక్తి- గంట్యాడ

విద్యార్థులు వ్యక్తిగత ఎదుగుదలకు క్రమశిక్షణ ఎంతో అవసరమని మదనాపురం మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ రామకృష్ణ అన్నారు. ఎన్ఎస్‌క్యూఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎ సౌజన్యంతో ఐటిఆర్‌సి కంపెనీ ఇంటర్నెషిప్ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్నెషిప్ ద్వారా క్రమశిక్షణ, నైపుణ్యం సాధించి జీవితంలో స్థిరపడాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి పై చదువులు చదివి ప్రయోజకులు కావాలన్నారు. తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలన్నారు. ఒకేషనల్ ట్రైనర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో 10 రోజులపాటు కార్యక్రమం నిర్వహించారు. తాటిపూడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మదనాపురం సచివాలయం, నెట్ సెంటర్లను సందర్శించారు. బ్యాంకు మేనేజర్ బాలాజీ పంచాయతీ కార్యదర్శులు కవిత చేతుల మీదుగా సర్టిఫికెట్లను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.